# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 4-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 28 పేజీలు:6 వెల: రూ.1/-


## కేబినెట్ కీలక నిర్ణయం.. సెప్టెంబర్ 17న తెలంగాణ జాతీయ సమైక్యతా దినం..

హైదరాబాద్, సెప్టెంబర్ 3: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం, 2022 సెప్టెంబర్17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్నది. ఈ నేపథ్యంలో 2022 సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం' గా పాటించాలని కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 16, 17, 18 తేదీలల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం నిర్ణయించింది.

## ప్రజల కోసం పోరాడిన కుటుంబ చరిత్ర మాది.. గర్వంగా ఫీలవుతున్నా : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 3: ప్రజల కోసం పోరాడిన కుటుంబ చరిత్ర మాది.. అందుకు భారతీయుడిగా, తెలంగాణవాసిగా గర్వంగా ఫీలవుతున్నాను అని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

మా కుటుంబం నుంచి అందరికీ ఆదర్శవంతమైన వ్యక్తిని మీకు ఇవాళ పరిచయం చేస్తున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మా అమ్మ వాళ్ల తండ్రి జే కేశవరావు.. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని.. 1940 చివరలో తెలంగాణ పోరాటానికి మద్దతుగా, నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కేశవరావు స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందారని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు ఎంత మంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

వారికి సంబంధం లేని విషయాలను కూడా తమదని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారని కేటీఆర్ విమర్శించారు.

## ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మెగా ర్యాలీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో మెగా ర్యాలీని నిర్వహిస్తోందని ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ వెల్లడించారు.

పార్టీ నేత రాహుల్ గాంధీ ఈ భారీ ర్యాలీని ప్రారంభిస్తారని చెప్పారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం ఈ ర్యాలీతో ముగియబోదని, సెప్టెంబర్ ఏడు నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర చేపట్టామని చెప్పారు.

కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ సాగే ఈ యాత్రలో కాంగ్రెస్ నేతలు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలపై మోదీ ప్రభుత్వం స్పందించడం లేదని, కేంద్ర ప్రభుత్వ అజెండా కేవలం ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడమేనని మండిపడ్డారు. 2021 నుంచి కాంగ్రెస్ పార్టీ ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతున్నదని చెప్పారు.

ఆదివారం జరిగే ర్యాలీకి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు తరలిరావాలని వేణుగోపాల్ కోరారు. ధరల పెరుగుదల పోరాటాన్ని పార్లమెంట్ నుంచి వీధులకు తీసుకువెళుతున్నామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజయ్ మాకెన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తన కార్పొరేట్ స్నేహితుల బాగు కోసం కార్పొరేట్ పన్నులు తగ్గిస్తూ సామాన్యుడిపై భారం మోపేలా జీఎస్టీ రేట్లను పెంచుతున్నారని ఆరోపించారు.

## భారీ భద్రత మధ్య 330 ఎకరాల్లోని ఆక్రమణల తొలగింపు

గౌహతి, సెప్టెంబర్ 3: భారీ భద్రత మధ్య 330 ఎకరాల్లోని ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. అస్సాంలోని సోంటిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బ్రహ్మపుత్ర నది ఉత్తర ఒడ్డున ఉన్న బార్చల్లా చితల్మారి ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో వేలాది మంది అక్రమంగా నివసిస్తున్నారు. ఆ నది దక్షిణ ఒడ్డు కోతకు గురికావడంతో నాగోన్, మోరిగావ్ జిల్లాలకు చెందిన వేలాది మంది ఈ ప్రాంతానికి వలస వచ్చారు. సుమారు 300 కుటుంబాలకు చెందిన వారు ఇళ్లు కట్టుకుని పదేళ్లకుపైగా ఇక్కడ ఉంటున్నారు.

కాగా, 330 ఎకరాల్లో విస్తరించిన ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అక్రమంగా నిర్మించిన ఇళ్లను, స్థలాలను ఆక్రమణదారులు ఖాళీ చేయాలంటూ అధికారులు ఎనిమిది నెలల కిందటే నోటీసులు ఇచ్చారు. దీంతో 90 శాతం మంది ఇప్పటికే ఖాళీ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మెగా ఆక్రమణల తొలగింపును అధికారులు చేపట్టారు. 50 జేసీబీ యంత్రాలు, వందల సంఖ్యలో కూలీలు, పదుల సంఖ్యలో అధికారులు, సుమారు 1,200 మంది సెక్యూరిటీ సిబ్బంది ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. అక్రమ ఇళ్ల నిర్మాణాలను కూల్చివేస్తున్నారు.

మరోవైపు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా పారా మిలిటరీ బలగాలు, అల్లర్లను అదుపు చేసే యంత్రాలతో ఆ ప్రాంతంలో మోహరించారు. అయితే పదేళ్లకుపైగా తాము ఇక్కడ నివాసిస్తున్నామని, ప్రభుత్వం తమకు పునరావాసం కల్పించలేదని కొందరు మహిళలు వాపోయారు. తాము ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### చరిత్రలో నేటినిజం





(సెప్టెంబర్ 4 సుశీల్‌కుమార్‌షిండే పుట్టిన రోజు...)

–రాధశ్రీ
సెల్:9494481210

## 17న పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 3: తెలంగాణ ఈ సెప్టెంబర్ 17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్నది. ఈ నేపథ్యంలో 2022 సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటించాలని కేబినెట్ నిర్ణయించిన విషయం విధితమే. సెప్టెంబర్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

ఇందులో భాగంగా 17న పబ్లిక్ గార్డెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం నెక్లెస్ రోడ్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు భారీ ఊరేగింపు చేపట్టనున్నారు.

తెలంగాణ జాతీయ సమైక్యతా దినంలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు జెండాలను ఎగురవేస్తారు.

## పండుగలను ప్రజలు సంతోషంతో.. గొప్పగా జరుపుకోవాలి : తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 3: పండుగలను గొప్పగా జరుపుకోవాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదనే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం మంజూరైన రూ. 12లక్షల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి వివిధ దేవాలయాల కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అన్ని పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నదన్నారు.

మన సంస్కృతిని చాటిచెప్పే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించడమే కాకుండా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న కారణంగా అనేక దేశాల్లో పండుగ నిర్వహిసున్నారని, ఇది మనకెంతో గర్వకారణమన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రైవేట్ దేవాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ. 15కోట్ల విడుదల చేయగా, మూడువేలకుపైగా దేవాలయాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు నామన శేషుకుమారి, ఉప్పల తరుణి, ఆకుల రూప, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సురక్షిత్ భారత్ చొరవ కింద 30వ బ్యాచ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ల (సిఐఎస్ఓ)లకు డీప్ డైవ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఇజిడి, ఎంఇఐటివై

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: భవిష్యత్తులో జరుగనున్న సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావడం కోసం, సంస్థలు తమ డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించుకోవడం సహా పెరుగుతున్న విపత్తును ఎదుర్కొనేందుకు తగిన భద్రతా చర్యలను నిర్ధారించడం కోసం ప్రభుత్వ శాఖల వ్యాప్తంగా ఫ్రంట్ లైన్ ఐటి అధికారులు, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అధికారుల (సిఐఎస్ఒలు) సామర్థ్యాల నిర్మాణం కోసం, సైబర్ నేరాల గురించి అవగాహనను పెంచాలన్న లక్ష్యంతో సైబర్ సురక్షిత్ భారత్ చొరవను రూపకల్పన చేయడం జరిగింది.

అవగాహన, విద్య, సశక్తత అన్న సూత్రాలపై పని చేస్తూ, సామర్థ్య నిర్మాణాల పథకం కింద నేషనల్ ఇ- గవర్నెన్స్ డివిజన్ (ఎన్ఇజిడి) ఆగస్టు 22-26, 2022 వరకు 30వ సిఐఎస్ఓ డీప్- డైవ్ (లోతైన విశ్లేషణ) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఎ)లో నిర్వహించిన 5 -రోజుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల నియమిత సిఐఎస్ఒలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పోలీసు, భద్రతా దళాల సాంకేతిక విభాగాలు, సిటిఒలు, సాంకేతిక/పిఎంయు బృందాలు సహా అధీన సంస్థలు/ పిఎస్‌యులుతో పాటుగా తమ తమ సంస్థలలో ఐటి వ్యవస్థల భద్రతను సంరక్షించేందుకు బాధ్యులైన అధికారుల కోసం రూపకల్పన చేశారు.

సైబర్ దాడులను సమగ్రంగా, కూలంకషంగా అర్థం చేసుకునేలా సిఐఎస్ఒలు చైతన్యపరిచి, సశక్తం చేయడం ఈ డీప్ డైవ్ శిక్షణా కార్యక్రమ నిర్దిష్ట లక్ష్యం. దీనితో పాటుగా, భద్రతకు సంబంధించిన తాజా సాంకేతికతల పట్ల అవసరమైన అవగాహన, వ్యక్తిగత సంస్థలు, పౌరులకు స్థూలమైన ఇ- మౌలిక సదుపాయాల ప్రయోజనాలను అందించడం కూడా ఈ లక్ష్యంలో భాగం. ఈ శిక్షణ చట్టపరమైన నిబంధనల సమగ్ర దృక్పథాన్ని అందించడం, సైబర్ భద్రతా పరిధికి సంబంధించిన విధానాలను రూపకల్పన చేసేందుకు సిఐఎస్ఒలు సశక్తం చేయడం, నిర్దిష్ట సైబర్ సంక్షోభ నిర్వహణ ప్రణాళికలను రూపొందించడానికి సిఐఎస్ఒలను సశక్తం చేస్తుంది.

ఈ కార్యక్రమ సెషన్‌కు ఎన్ఇజిడి పిడిసిఇఒ శ్రీ అభిషేక్ సింగ్, ఐఐపిఎ డిజి శ్రీ ఎస్. ఎన్. త్రిపాఠి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వర్తమానంలో పెరుగుతున్న సైబర్ దాడుల దృష్ట్యా సైబర్ భద్రతా ప్రాముఖ్యతను నొక్కి చెప్తూ తమ సంస్థల సైబర్ భద్రతా కృషికి మద్దతునివ్వడంతో పాటుగా సిఐఎస్ఒలు వినూత్నంగా, భవిష్యత్ దృష్టితో ఆలోచించవలసింది సిఐఎస్ఒలను శ్రీ త్రిపాఠి ప్రోత్సహించారు. వ్యక్తిగత స్థాయిలో సైబర్ భద్రత నిర్వహణ అవసరాన్ని నొక్కి చెప్తూ, పాల్గొన్న అందరు సిఐఎస్ ఒలను తగిన లైసెన్స్ డ్ సాఫ్ట్‌వేర్ ను ఉపయోగించవలసిందిగా తన సందేశంలో శ్రీ అభిషేక్ సింగ్ నొక్కి చెప్పారు. ఈ పరిధిలో భారత ప్రభుత్వ వివిధ చొరవలను, ముఖ్యంగా కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించిన సంభావ్య సైబర్ బెదిరింపులను పరిష్కరించడానికి తక్షణమే స్పందించే నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ (ఎన్‌సిఐఐపిసి)ని పట్టి చూపుతూ గుర్తు చేశారు. సైబర్ భద్రతకు సంబంధించిన కీలక అంశాలైన పాలనా విపత్తు, నిబద్ధత, అభివృద్ధి చెందుతున్న సైబర్ భద్రతా పోకడలు, భారతదేశంలో సైబర్ భద్రతా ఉత్పత్తుల క్షేత్రం, నెట్‌వర్క్ భద్రత, సైబర్ క్రైసిస్ వర్క్‌ప్లేస్ ప్లాన్, అప్లికేషన్, డాటా భద్రత, క్లౌడ్ భద్రత, మొబైల భద్రత, క్రిప్టోగ్రఫీ, సైబర్ భద్రత పరీక్ష, ఆడిట్, ఐటి చట్టంలో సైబర్ భద్రతకు సంబంధించిన అంశాలు, ఐఎస్ ఒ 27001 సహా ఐఎస్ఎంఎస్ ప్రమాణాలు సహా వివిధ పరిశ్రమ, విద్య సంస్థలు, ప్రభుత్వం వైపు నుంచి విషయ పరిజ్ఞాన నిపుణులను ఈ శిక్షణా కార్యక్రమం ఒక చోటకు చేర్చింది. సెషన్ చివర్లో పాల్గొన్నవారు చేసిన ప్రభావవంతమైన ప్రెజెంటేషన్ సెషన్ పరస్పరం విషయాలను పంచుకునేందుకు తోడ్పడింది.

2018లో ప్రారంభించిన సిఐఎస్ఓ శిక్షణ ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) నమూనాలో ప్రభుత్వ, పరిశ్రమల సహ వ్యవస్థకు సంబంధించిన ప్రత్యేక భాగస్వామ్యం. 2018 జూన్ నుంచి ఈ కార్యక్రమం తమతమ సంస్థల డిజిటల్ మౌలిక సదుపాయాలను, వ్యవస్థల భద్రత కోసం 1,224 సీనియర్ అధికారులను అర్హులను, సశక్తులను చేసింది.

## డెబిట్, క్రెడిట్ కార్డుల రక్షణకు కొత్త రూల్స్.. అక్టోబర్ నుంచి అమలు చేయనున్న ఆర్‌బీఐ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: బ్యాంకు అకౌంట్ హోల్డర్లను ఆర్థిక మోసాల నుంచి రక్షించడానికి ఆర్బీఐ కొత్త రూల్స్?ని తీసుకొస్తోంది. క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలను సేఫ్?గా ఉంచేందుకు కార్డు టోకనైజేషన్ చేస్తోంది. ఈ నియమం ప్రకారం కార్డ్ హోల్డర్లు తమ కార్డును టోకెన్‌గా మార్చుకోవాలి. ఇప్పుడు వ్యాపారి, చెల్లింపు గేట్‌వే కంపెనీ కార్డ్ చెల్లింపు సమయంలో మీ డేటా, కార్డ్ వివరాలు సేవ్ చేయలేరు. బదులుగా వారు టోకెన్ వివరాలను సేవ్ చేస్తారు. అయితే వాటిని మీరే సృష్టించుకుంటారు. దీనికి సంబంధించిన తేదీని ఆర్బీఐ ఖరారు చేసింది. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్ ప్రకారం ఈ నిబంధన అక్టోబర్ 1 నుంచి అమలులోకి వస్తుంది. ఇక మీదట కార్డ్ ద్వారా చెల్లిస్తే కార్డ్ వివరాలను టోకెన్‌తో భర్తీ చేయాలి. ఈ నియమాన్ని అమలు చేయడానికి కొంత సమయం పడుతుంది. కాబట్టి ముందుగా కార్డ్ టోకనైజేషన్ విధానం ఏంటో తెలుసుకుందాం.

మీరు ఎక్కడైనా కార్డ్ చెల్లింపులను ప్రాసెస్ చేసినప్పుడు ఆ వ్యాపారి ప్లాట్‌ఫారమ్ మీ కార్డ్ నంబర్, మీ అఎ, గడువు తేదీ మొదలైన కార్డ్ వివరాలను సులభంగా, వేగవంతమైన చెల్లింపు అనుభవం కోసం డేటాబేస్‌లో స్టోర్ చేయాల్సి వస్తుంది. ఇది ఇప్పటి వరకు జరిగే పద్ధతి. కానీ, భద్రతపరంగా ఇది సురక్షితమైనది కాదు. ఆ వెబ్‌సైట్ / ప్లాట్‌ఫారమ్ / వ్యాపారి డేటా హ్యాక్ చేస్తే మీ డేటా కూడా లీక్ అయ్యే చాన్సెస్ ఉంటాయి. అందుకే కార్డ్ టోకనైజేషన్ ఆప్షన్‌ను ఆర్‌బీఐ ప్రవేశపెట్టింది.

ఈ నియమం ప్రకారం.. ఇక మీదట కార్డ్ చెల్లింపు చేసినప్పుడు టోకెన్‌ను రూపొందించాలి. అప్పుడు వ్యాపారి మీ కార్డ్ వివరాలను సేవ్ చేసే చాన్సెస్ ఉండవు. టోకెన్ వివరాలు మాత్రమే వ్యాపారికి వెళ్తాయి. ఖీఃఎ రూల్స్ ప్రకారం.. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ తర్వాత కార్డ్ హోల్డర్ల వివరాలను బ్యాంక్ లేదా కార్డ్ జారీ చేసే సంస్థ/నెట్‌వర్క్ తప్ప మరెవరూ సేవ్ చేయలేరు. దీనికి ముందు వినియోగదారులు టోకెన్‌తో కార్డ్ వివరాలను ఫిల్ చేయాల్సి ఉంటుంది. అంటే మీ కార్డ్‌ను సురక్షితంగా ఉంచే బాధ్యత బ్యాంకులు, కార్డుదారులపైనే ఉంటుంది.

## ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే సంస్థల్లో ఈడీ సోదాలు!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: చైనీయుల ఆధ్వర్యంలో నడుస్తున్న లోన్ యాప్‌ల అంశంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగా బెంగళూరులోని రేజోర్‌పే, పేటీఎం, క్యాష్ ఫ్రీ వంటి ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వేస్ సంస్థల కార్యాలయాలపై దాడులు చేసింది. ఆరుచోట్ల సోదాలు కొనసాగుతున్నాయని శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. చైనీయుల నియంత్రణలో నడుస్తున్న ఈ సంస్థలపై జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు రూ. 17 కోట్లు జప్తు చేసినట్లు వివరించింది. ఈ సొమ్ము 'మర్చంట్ ఐడీస్, చైనీయుల నియంత్రణలోని సంస్థల బ్యాంకు ఖాతాల్లో' జమ చేశారని తెలిపింది.

భారతీయుల పేరిట పత్రాలు సృష్టించి.. వారిని ఆయా సంస్థల డైరెక్టర్లుగా నియమించి ఆన్‌లైన్ రుణాల మంజూరు చేస్తున్నాయని ఈడీ అభియోగం. వేర్వేరు మర్చంట్ ఐడీలు, ఖాతాలు నిర్వహిస్తున్న పేమెంట్ గేట్‌వే సంస్థలు, బ్యాంకులు చట్ట విరుద్ధంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈడీ అధికారులు తెలిపారు. తమ తనిఖీల్లో రెజోర్‌పే, క్యాష్ ఫ్రీ పేమెంట్స్, పేటీఎం పేమెంట్ సర్వీసెస్ వంటి సంస్థలను చైనీయులు నియంత్రిస్తున్నారని తేలిందని చెప్పారు.

ఈ ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వే సంస్థలు మొబైల్ యాప్స్ ద్వారా చిన్న మొత్తాల రుణాలను త్వరితగతిన మంజూరు చేసి, అటుపై వాటి వసూళ్ల పేరిట అమాయకులను వేధిస్తున్నాయని ఈడీ ఆరోపించింది. రుణాలు పంపిణీ చేశాక అధిక వడ్డీ వసూలు చేస్తూ అమాయకులను వేధిస్తున్నట్లు దేశవ్యాప్తంగా వార్తలొచ్చాయి. వడ్డీ ఇవ్వని వారిని బెదిరించిన ఘటనలపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి.

## ఈనెల 5 నుంచి చేప పిల్లల పంపిణీ: మంత్రి తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 3: ఈ నెల 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లలను పంపిణీ చేయనున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వచ్చే సోమవారం కార్యక్రమాన్ని ప్రాంభించనున్న నేపథ్యంలో అన్ని జిల్లాల మత్స్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొత్తం 26,778 నీటి వనరులలో రూ. 68 కోట్ల చేప పిల్లలు విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం పారదర్శకంగా అమలయ్యేలా పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మత్స్యమిత్ర యాప్‌ను ప్రారంభించారు. సోమవారం (ఈనెల 5న) జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేప పిల్లలను విడుదల చేయనున్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంతో రాష్ట్రంలో మత్స్య సంపద గణనీయంగా పెరిగిందన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల్లో నదీ జలాల ఇష్యూ.. మాట్లాడుకుంటేనే తగిన పరిష్కారం: అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: నదీజలాల సమస్యలకు పరిష్కారాన్ని అన్వేషించాలని దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోరారు. శనివారం జరిగిన దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు హాజరైన 30వ దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరస్పరం పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కోరినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.

జలాల పంపకానికి సంబంధించిన సమస్యలకు ఉమ్మడి పరిష్కారాన్ని అన్వేషించాలని దక్షిణ జోనల్ కౌన్సిల్‌లోని అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి పిలుపునిచ్చారు. దక్షిణాదిలోని అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలలో తమిళనాడు, కర్నాటక మధ్య కావేరి సమస్య.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా నదీ జలాల భాగస్వామ్య వివాదం ఉన్నాయి.

తిరువనంతపురంలో ఈరోజు (శనివారం) జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ 30వ సమావేశంలో మొత్తం 26అంశాలు చర్చించారు. వీటిలో 9 సమస్యలను పరిష్కరించారు. మరో 17 అంశాలు తదుపరి పరిశీలన కోసం రిజర్వ్ చేశారు. వీటిలో 9 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించినవి అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తమ పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరస్పరం పరిష్కరించుకోవాలని అమిత్ షా ఈ సందర్భంగా కోరారు.

## ఆర్టెమిస్ రాకెట్‌ను ఇవాళ మరోసారి ప్రయోగించనున్న నాసా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: చంద్రుడిపైకి వెళ్లే ఆర్టెమిస్-1 రాకెట్‌ను ఇవాళ నాసా మళ్లీ ప్రయోగించనున్నది. గత సోమవారం జరగాల్సిన ప్రయోగం కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఆర్టెమిస్ ప్రాజెక్టులో భాగంగా స్పేస్ లాంచ్ సిస్టమ్(ఎస్ఎల్ఎస్) రాకెట్‌ను నాసా ప్రయోగిస్తోంది. దీనితో పాటు ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా నాసా నింగిలోకి పంపనున్నది. ప్రస్తుతం కెన్నడీ స్పేస్ సెంటర్ వద్ద పాజిటివ్ మూడ్ ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం స్థానికల కాలమానం ప్రకారం మధ్యాహ్నం 14.17 నిమిషాలకు ప్రయోగం జరగనున్నది.

ఆర్టెమిస్-1 ప్రాజెక్టు ప్రధాన టార్గెట్ ఓరియన్ సిస్టమ్‌ను పరీక్షించడమే. అంతరిక్ష వాతావరణంలో ఎలా ఓరియన్ క్యాప్సూల్స్ పనిచేస్తోందో నాసా టెస్ట్ చేయనున్నది. వ్యోమగాములను మోసుకువెళ్లే ఓరియన్ క్యాప్సూల్ ఎలా రీ ఎంట్రీ ఇస్తుంది, కిందకు ఎలా దిగుతుంది, రికవరీ ఎలా ఉంటుందో నాసా టెస్ట్ చేయనున్నది. వ్యోమగాములతో కూడిన ఆర్టెమిస్-2 ప్రాజెక్టు 2024లో నింగిలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

## ఖాళీ భూములు లాక్కోవడానికే ఏపీ ప్రభుత్వ సర్వే : సీపీఎం విమర్శ

ఎన్టీఆర్ జిల్లా , సెప్టెంబర్ 3: ఖాళీగా ఉన్న భూములను గుర్తించి లాక్కునేందుకు ఏపీ సర్కార్ భూ సర్వే చేపడుతున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా విమర్శించింది. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు నేతృత్వంలో దోనేపూడి కాశీనాథ్, బీ రమణారావు, సీహెచ్ శ్రీనివాస్, నిజాముద్దీన్, వెంకటేశ్వరరావు, సుందరరామరాజు, కోటేశ్వరరావు తదితరులతో కూడిన సీపీఎం నాయకుల బృందం రామకృష్ణాపురం బుడమేరు ప్రాంతంలోని సాగునీటి భూములను సందర్శించింది. నగరంలో అధికార పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఆరోపించారు. భూములను కాపాడాల్సిన అధికార పార్టీ నేతలు భూములు లాక్కోవడం 'కంచెనే చేను మేసిన' చందంగా ఉన్నదని విమర్శించారు. కోట్లాది రూపాయల విలువైన ఇరిగేషన్ భూములను ప్రజాప్రతినిధులు లాక్కుంటూ ఉంటే ప్రభుత్వం మౌనం వహించడం గర్హనీయమన్నారు.

ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో అధికారులు కబ్జాకు గురైన స్థలంలో 'ఈ భూమి నీటిపారుదల శాఖకు చెందినది' అని బోర్డును ఏర్పాటు చేసినా భూకబ్జాకు పాల్పడ్డారని, అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విచారం వ్యక్తం చేశారు. అధికారులు కబ్జా చేసిన వ్యక్తుల పేర్లు ప్రస్తావించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి భూములు లాక్కోవడానికి ప్రయత్నించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం వినియోగించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో భూ సర్వే చేపట్టిందని, అయితే అధికార పార్టీ నేతలు తమ జేబులు నింపుకునేందుకు ఖాళీ స్థలాలను గుర్తిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు తెలిపారు. పట్టపగలు జేసీబీలతో భూకబ్జాదారులు భూమిని చదును చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రజల నుంచి తమకు ఎలాంటి సమాచారం అందడం లేదని అధికారులు పేర్కొనడం చాలా అసంబద్ధం అని విమర్శించారు.

# ఆప్యాయంగా పలకరించే ప్రజలందరూ నాకు బంధువులే -మంత్రి జయరాం



అమరావతి, సెప్టెంబర్ 3: తన నియోజకవర్గంలో తనను మామ, అన్న అంటూ ఆప్యాయంగా పలకరించే ప్రజలందరూ తనకు బంధువులేనని.. ఆప్యాయతను పంచే నాయకుడు మీకు కావాలా.. లేక అధికారం చెలాయించే నాయకుడు మీకు కావాలా అని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆస్పరి మండల పరిధిలోని బినిగేరి గ్రామంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గుమ్మనూరు జయరాం, వైసీపీ ఆలూరు తాలుక ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలను మన వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ గ్రామానికి ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, అదనంగా గ్రామ మంచినీటి పైపులైను సమస్యను పరిష్కరించుకోవడానికి రూ.10 లక్షలు మీ గ్రామానికి ఇవ్వబోతున్నట్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు, మొత్తం ఈ బినిగేరి గ్రామానికి రూ.20 లక్షలు ఇప్పటికిప్పుడు మంజూరు చేస్తున్నట్లు మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్పీటీసీ దొరబాబు, సింగిల్ విండో చైర్మన్ గోవర్ధన్, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ పెద్దయ్య, వెంకన్న, పురుషోత్తం రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాం భీమ్ నాయుడు, ఆలూరు మండల కన్వీనర్ వీరేశ్, వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరూ విఘ్నేశ్వరుని కృపా కటాక్షాలతో సుభిక్షంగా ఉండాలి :గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ ప్రజలందరూ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో సుభిక్షంగా ఉండాలని అధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు వేములవాడ పట్టణంలో న్యూ టైగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జగణపతిని శుక్రవారం అధ్య ఫౌండేషన్ చైర్మెన్ గోలి మోహన్ , కౌన్సిలర్ గొలి మహేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు .విఘ్నేశ్వరునికి కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారుఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,భోగ్యభాగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని కోరారు. అనంతరం గోలి మోహన్ , మహేష్ ను తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ పులి రాంబాబు గౌడ్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పిడి శ్రీధర్, నందిపేట రమణాయాదవ్, గిన్నె రవీందర్ కి సీర్ శ్రీనివాస్, ఎక్స్ ప్రవీణ్ , రమేష్ టైగర్ యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు...



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 13 వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పార్టీలకతీతంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా పనిచేశారని, అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల మధ్యలోనే ఉన్నాయని గుర్తు చేశారు.. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాసీన్.ఇమ్రాన్.జమాల్. ఆశ్రఫ్.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు,

# 41వ రోజుకు చేరిన వీఆర్ఏ జేఏసీ నిరవధిక సమ్మె..

సంగారెడ్డి సెప్టెంబర్ 3 (నేటి నిజం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏ ఉద్యోగులకు ఇస్తానన్న హామీలు నెరవేర్చాలని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గత 40 రోజులుగా రాత్రింబగళ్లు నిరవదిక సమ్మె చేపడ్తున్నమని రాయికోడ్ మండలంలో వీఆర్ఏ జేఏసీ మండల అధ్యక్షుడు జి.పి. రత్నం అవేదన వ్యక్తం చేశారు.

శనివారము నాడు రాయికోడ్ మండలం తసిల్దార్ కార్యలయం ముందు 41వ రోజు సమ్మెలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు పే స్కేల్ చేస్తానని, 55 సంవత్సరాల వయసు నిండిన వారి వారసులకు ఉద్యోగం ఇస్తానని , అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్ ఇస్తానని చెప్పి 23 నెలలు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆయన అన్నారు. రాబోవు అసెంబ్లీ సమావేశాలకు ముందే రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని విశ్వాషిస్తున్నమని అన్నారు. హామీలు నెరవేరని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివకుమార్, శ్రీశైలం, లక్ష్మి, గోపాల్ ,అశోక్ ,వీరేందర్ తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మంగళూరులో వివిధ పథకాలను దేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: దాదాపు గా 3800 కోట్ల రూపాయల విలువ కలిగిన యాంత్రీకరణ మరియు పారిశ్రామికీకరణ పథకాల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న మంగళూరు లో ప్రారంభోత్సవం తో పాటు, శంకు స్థాపన చేశారు.

ఈ కార్యక్రమాని కి తరలి వచ్చిన సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు భారతదేశం యొక్క చరిత్ర లో ఒక మరపురానటువంటి రోజు అన్నారు. అది ప్రాదేశిక భద్రత కావచ్చు, లేదా ఆర్థిక భద్రత కావచ్చు, భారతదేశం పెద్ద పెద్ద అవకాశాల కు నిలయం గా ఉంది అని ఆయన అన్నారు. ఇదే రోజు ఐఎన్ఎస్ విక్రాంత్ ను ప్రారంభించుకోవడాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తెస్తూ, భారతదేశం లో ప్రతి ఒక్కరు గర్వం గా భావిస్తున్నారు అని పేర్కొన్నారు.

ఈ రోజు న ప్రారంభించిన లేదా శంకు స్థాపన జరిగిన ప్రాజెక్టుల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఈ పథకాలు జీవన సౌలభ్యాన్ని పెంపొందింప చేయడం తో పాటు, ప్రత్యేకించి కర్నాటక లో ఉపాధి ని కల్పించనున్నాయి అని స్పష్టం చేశారు. 'ఒక జిల్లా మరియు ఒక ఉత్పాదన' పథకం మత్స్యకారుల కు, చేతివృత్తుల వారికి, అలాగే రైతుల కు వారి వారి ఉత్పాదనల కు బజారు ను అందుబాటు లోకి తీసుకు రావడానికి దోహద పడుతుందని ఆయన అన్నారు.

'పంచ్ ప్రణ్' (అయిదు ప్రతిజ్ఞలు) గురించి ప్రధాన మంత్రి వ్యాఖ్యానిస్తూ, వాటి లో ఒకటోది అభివృద్ధి చెందిన భారతదేశాన్ని రూపొందించడం అని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలి అంటే, అందుకు దేశం లోని తయారీ రంగాన్ని 'మేక్ ఇన్ ఇండియా' ద్వారా విస్తృతం చేయడం అనేది చాలా అవసరం అని పేర్కొన్నారు.

నౌకాశ్రయాలు ప్రధానం గా తోడ్పాటును అందించేటువంటి అభివృద్ధి దిశ లో సాగేందుకు దేశం చేస్తున్న కృషి ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఇది అభివృద్ధి కి తోడ్పడే ఒక ముఖ్యమైన మంత్రం అని నొక్కి చెప్పారు. ఆ తరహా ప్రయాసల ఫలితం గా భారతదేశం లోని నౌకాశ్రయాల సామర్థ్యం కేవలం 8 సంవత్సరాల లో దాదాపు గా రెట్టింపు అయింది అని ఆయన అన్నారు.

గడచిన 8 సంవత్సరాల లో మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధి కి ప్రాధాన్యం ఇవ్వడాన్ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ, దీని నుండి ఎంతో లబ్ధి ని పొందిన రాష్ట్రం ఏది అంటే, అది కర్నాటక యే అన్నారు. "సాగర మాల పథకం యొక్క అతి పెద్ద లబ్ధిదారుల లో కర్నాటక ఒకటి గా ఉంది అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. రాష్ట్రం లో గత 8 ఏళ్ళ లో 70 వేల కోట్ల రూపాయల........... కు పైగా విలువ కలిగిన హైవే పథకాల ను రాష్ట్రం లో జోడించడమైంది. అలాగే, ఒక లక్ష కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టులు సైతం త్వరలోనే రానున్నాయని ఆయన అన్నారు. కర్నాటక లో గత 8 సంవత్సరాల లో ప్రాజెక్టుల కోసం ఉద్దేశించిన రైల్ వే బడ్జెటు నాలుగింతలు పెరిగింది అని ఆయన అన్నారు.

8 ఏళ్ళ లో చోటు చేసుకొన్న పరిణామాల ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, దేశం లో పేద ప్రజల కోసం 3 కోట్ల కు పైగా ఇళ్ళ ను నిర్మించడం జరిగింది. మరి కర్నాటక విషయానికి వస్తే 8 లక్షల కు పైచిలుకు పక్కా ఇళ్ళ కోసం పేదల కు అనుమతి ని ఇవ్వడమైంది అని వివరించారు. "వేల కొద్దీ మధ్యతరగతి కుటుంబాల కు కూడా ఇళ్ళు నిర్మించుకోవడం కోసం కోట్ల కొద్దీ రూపాయల సమర్థన ను అందించడమైంది" అని ప్రధాన మంత్రి వివరించారు. జల్ జీవన్ మిషన్ లో భాగం గా దేశం లో 6 కోట్ల కు పైగా కుటుంబాల ను కేవలం మూడు సంవత్సరాల వ్యవధి లో గొట్టపు మార్గాల ద్వారా నీటి సరఫరా సదుపాయం తో జత పరచడమైంది అని కూడా ఆయన తెలిపారు. "గొట్టపు మార్గం ద్వారా నీరు కర్నాటక లో 30 లక్షల కు పైచిలుకు గ్రామీణ కుటుంబాల కు అందింది, ఇలా జరగడం ఇదే తొలిసారి" అని ప్రధాన మంత్రి అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం లో భాగం గా దేశం లో సుమారు 4 కోట్ల మంది పేద ప్రజానీకం ఆసుపత్రి లలో చేరిన కాలం లో ఉచిత వైద్య చికిత్స ను అందుకొన్నారు అని ప్రధాన మంత్రి వెల్లడించారు. "దీనితో దాదాపు 50 వేల కోట్ల రూపాయల ను పేదల కోసం వెచ్చించి ఉండవలసిన సొమ్ము అనేది ఆదా అయింది. కర్నాటక కు చెందిన 30 లక్షల కు పైగా రోగులు కూడా ఆయుష్మాన్ భారత్ ద్వారా లాభపడ్డారు" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆర్థికం గా స్తోమత లేనటువంటి పరిస్థితుల కారణం గా ఇది వరకు పట్టించుకోనటువంటి వ్యక్తుల ను నిర్లక్ష్యం చేయకూడదని ప్రభుత్వం జాగ్రత్త వహిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, చేపల ను పట్టేవారు, వీధి వ్యాపారస్తులు, అలాగే కోట్ల మంది ఆ కోవ కు చెందిన ప్రజలు మొట్టమొదటిసారి గా దేశాభివృద్ధి తాలూకు ప్రయోజనాల ను అందుకోవడం మొదలు పెట్టారు అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. "వారు భారతదేశం ప్రగతి లో పాలుపంచుకొంటున్నారు" అని ఆయన అన్నారు.

భారతదేశాని కి లభించిన ఏడున్నర వేల కిలో మీటర్ ల కోస్తా తీర ప్రాంతం పట్ల ప్రతి ఒక్కరి శ్రద్ధ ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, దేశాని కి ఉన్న ఈ శక్తి ని పూర్తి స్థాయి లో వినియోగించుకోవాలి అన్నారు. "పర్యటన రంగం వృద్ధి చెందితే, దాని తాలూకు లాభాల ను మన కుటీర పరిశ్రమలు, మన చేతివృత్తుల వారు, గ్రామీణ పరిశ్రమలు, వీధిల లో తిరుగుతూ సామానులు విక్రయించేవారు, ఆటో రిక్షాల ను నడిపేవారు, టాక్సీ డ్రైవర్ లు మొదలైన వర్గాలు ప్రయోజనాల ను అందుకొంటారు అని ప్రధాన మంత్రి అన్నారు. న్యూ మంగళూరు పోర్టు అదే పని గా విహార యాత్ర ప్రధానమైన పర్యటన రంగాని కి దన్ను గా నిలచేటటువంటి కొత్త కొత్త సదుపాయల ను జోడిస్తున్నది అని తెలిసి నాకు సంతోషం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

"ప్రస్తుతం డిజిటల్ మాధ్యమం ద్వారా చెల్లింపులు జరపడం అనేది ఒక చరిత్రాత్మకమైన స్థాయి కి చేరింది. అంతేకాకుండా, భీమ్-యుపిఐ వంటి మన నూతన ఆవిష్కరణలు ప్రపంచం యొక్క దృష్టి ని ఆకర్షిస్తున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రస్తుతం దేశ ప్రజానీకం మంచి బలమైన సంధాన సదుపాయం కలిగిన ఇంటర్ నెట్ వేగం గాను, చౌక గాను అందుబాటు లో ఉండాలి అని కోరుకొంటోంది అని కూడా ప్రధాన మంత్రి అన్నారు. గ్రామ పంచాయతీల ను దాదాపు గా 6 లక్షల కిలో మీటర్ ల ఆప్టికల్ ఫైబర్ ను అమర్చడం ద్వారా జత పరచడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. "5జి సదుపాయం ఈ రంగం లో ఒక కొత్త క్రాంతి ని తీసుకు వస్తుంది. కర్నాటక లో డబల్ ఇంజిన్ ప్రభుత్వం సైతం ప్రజల ఆకాంక్షలు మరియు వారి అవసరాల ను త్వరితగతిన తీర్చడం కోసం కృషి చేస్తుండడం చూస్తే నాకు ఆనందం గా ఉంది" అని ఆయన అన్నారు.

ఇటీవల వెలువడిన జిడిపి గణాంకాల ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, కరోనా కాలం లో భారతదేశం అమలు పరచిన విధానాలు, మరియు నిర్ణయాలు భారతదేశం యొక్క అభివృద్ధి లో ఒక ముఖ్యమైన పాత్ర ను పోషించాయి అని పేర్కొన్నారు. "కిందటి సంవత్సరం లో, ప్రపంచం లో అనేకమైన అంతరాయాలు తలెత్తినప్పటికీ భారతదేశం యొక్క ఎగుమతులు మొత్తం కలుపుకొంటే 670 బిలియన్ డాలర్ తో సమానమైన విలువ కలిగినవి గా ఉన్నాయి. రూపాయల లో అయితే ఈ మొత్తం 50 లక్షల కోట్ల రూపాయలు అన్నమాట. ప్రతి ఒక్క సవాలును అధిగమిస్తూ, భారతదేశం 418 బిలియన్ డాలర్ విలువైన వస్తురూప ఎగుమతుల తో ఒక కొత్త రెకార్డు ను సృష్టించింది. ఇది 31 లక్షల కోట్ల రూపాయల కు సమానం" అని ప్రధాన మంత్రి అన్నారు.

దేశం యొక్క వృద్ధి చోదక శక్తి తో ముడిపడి ఉన్నటువంటి ప్రతి ఒక్క రంగం ప్రస్తుతం పూర్తి సామర్థ్యం తో నడుస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. సేవల రంగం కూడా శరవేగం గా వృద్ధి చెందుతోంది అని ఆయన అన్నారు. పిఎల్ఐ పథకాల ప్రభావం ఏమిటనేది తయారీ రంగం లో చాలా స్పష్టం గా కనిపిస్తోంది అని ఆయన అన్నారు. "మొబైల్ ఫోన్ లు సహా, యావత్తు ఎలక్ట్రానిక్ మేన్యుఫాక్చరింగ్ సెటప్ ఎన్నో రెట్లు మేరకు వృద్ధి చెందింది" అని ఆయన అన్నారు. భారతదేశం లో సరికొత్త గా ఎదుగుతున్నటువంటి ఆటబొమ్మల రంగం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలి అని ప్రధాన మంత్రి పేర్కొంటూ, ఆ రంగం లో గడచిన మూడేళ్ళ లో ఆటబొమ్మల దిగుమతులు తగ్గాయని, ఎగుమతులు సైతం దాదాపు అదే ధోరణి లో పెరిగాయని తెలిపారు. "ఇవి అన్నీ కూడా దేశం లోని కోస్తా తీర ప్రాంతాల ద్వారా ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందుతూ ఉన్నాయి, దేశం లోని కోస్తా తీర ప్రాంతాలు భారతదేశ వస్తువుల ను ఎగుమతి చేసేందుకు వనరుల ను అందిస్తున్నాయి, మరీ ముఖ్యం గా మంగళూరు వంటి ప్రధాన నౌకాశ్రయాలు ఈ పని ని నెరవేరుస్తున్నాయి" అని ప్రధాన మంత్రి వివరించారు.

ప్రాజెక్టుల వివరాలు

ఇంచుమించు 3800 కోట్ల రూపాయల విలువైన యాంత్రీకరణ మరియు పారిశ్రామికీకరణ పథకాల ను ప్రధాన మంత్రి మంగళూరు లో ప్రారంభించడం తో పాటు కొన్నిటి కి శంకుస్థాపన కూడా చేశారు.

న్యూ మంగళూరు పోర్ట్ ఆథారిటి ఆధ్వర్యం లో నడిచేటటువంటి కంటేనర్ స్ మరియు ఇతర సరకు రవాణా కు ఏర్పాటుల ను చేయాలి అనే ఉద్దేశం తో బెర్త్ నెంబర్ 14 యొక్క యాంత్రీకీకరణ కోసమని 280 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ప్రాజెక్టు ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. యాంత్రీకరణ పూర్తి కావడం అనేది టర్మినల్ యొక్క సామర్థ్యాన్ని పెంపొందింపచేస్తుంది. అంతే కాకుండా నౌకాశ్రయం లో సరకుల ను దించడానికి, ఎక్కించడానికి తక్కువ సమయం పడుతుంది. సరకులను బెర్త్ వద్దకు చేరవేసే కంటే ముందు చేపట్టే ప్రక్రియల లో ఆలస్యం తలెత్తదు. నౌకాశ్రయం లో సరకు ను అట్టిపెట్టి ఉంచే కాలం లో సుమారు 35 శాతం వరకు తగ్గిపోగలదు. ఈ విధం గా కార్యకలాపాలు చేపట్టే వాతావరణం లో మెరుగుదల చోటు చేసుకొంటుంది. నౌకాశ్రయం లో వ్యాపారపరమైన అవకాశాల కు ప్రోత్సాహం లభించనుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు లోని ఒకటో దశ ను ఫలప్రదం గా పూర్తి చేయడమైంది. తద్వారా నౌకాశ్రయం హేండ్ లింగ్ కెపాసిటీ కి 4.2 ఎమ్ టిపిఎ తోడయింది; 2025వ సంవత్సరాని కల్లా నౌకాశ్రయం హ్యాండ్ లింగ్ కెపాసిటీ మరింత అధికమై 6 ఎమ్ టిపిఎ కు పైచిలుకు స్థాయి కి చేరుకొంటుంది.

నౌకాశ్రయం ఆధ్వర్యం లో నడిచే ఇంచుమించు 1,000 కోట్ల రూపాయల విలువ కలిగిన అయిదు ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అత్యాధునిక క్రయోజనిక్ ఎల్ పిజి స్టోరేజి ట్యాంక్ టర్మినల్ కలసి ఉండేటటువంటి ఏకీకృత ఎల్ పిజి మరియు బల్క్ లిక్విడ్ పిఒఎల్ సదుపాయం, 45,000 టన్నుల పూర్తి సామర్థ్యం కలిగివుండే విఎల్ జిసి (అతి పెద్ద గ్యాస్ కేరియర్) లను నింపే మరియు ఖాళీ చేసే పని ని చక్కని నేర్పు తో చేయగలుగుతుంది. ఈ సదుపాయం ఆ ప్రాంతం లో 'ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన' కు అండదండల ను అందించడంతో పాటు దేశం లో అగ్రగామి ఎల్ పిజి దిగుమతి సౌలభ్యం కలిగిన నౌకాశ్రయాల లో ఒకటి అయ్యే హోదా ను ఈ పోర్టు కు కట్టబెడుతుంది. నిలవ ట్యాంకు లు, ఖాద్య తైలాల శుద్ధి కర్మాగారం, బిట్యూమిన్ నిలవ మరియు తత్సంబంధి సదుపాయాలు, బిట్యూమిన్ మరియు ఖాద్య తైలాల నిలవ తత్సంబంధి సదుపాయాల నిర్మాణ ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టుల తో బిట్యూమిన్ మరియు ఖాద్య తైలాల వాహక నౌకల పనుల కు పట్టే సమయం తగ్గుతుంది, అంతేకాకుండా సరకు రవాణా కు అయ్యే వ్యయం సైతం తగ్గుతుంది. కులాయి లో ఫిశింగ్ హార్బర్ అభివృద్ధి పనుల కు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. దీని ద్వారా చేపల ను పట్టే అవకాశాలు, వాటికి ప్రపంచ బజారు లో మెరుగైన ధరలు లభించే అవకాశాలు పెరిగిపోగలవు. ఈ కార్యాన్ని సాగర్ మాల కార్యక్రమం లో భాగం గా చేపట్టడం జరుగుతుంది; మరి వీటి వల్ల మత్స్యకారుల సముదాయాని కి సామాజిక పరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు చెప్పుకోదగిన స్థాయి లో లభిస్తాయి.

మంగళూరు రిఫైనరీ ఎండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ చేపట్టే రెండు పథకాల ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఆ పథకాల లో బిఎస్-6 ఉన్నతీకరణ ప్రాజెక్టు మరియు సముద్ర జలం నిర్లవణీకరణ ప్లాంటు లు ఉన్నాయి. వీటిలో బిఎస్-6 అప్ గ్రెడేశన్ ప్రాజెక్టు విలువ దాదాపు గా 1830 కోట్ల రూపాయలు ఉంటుంది. ఇది బిఎస్-6 గ్రేడు కు చెందిన పర్యావరణ హితకరమైనటువంటి అత్యధిక శుద్ధత కలిగిన ఇంధనం ఉత్పత్తి కి దోహదం చేస్తుంది. దీనిలో గంధకం మోతాదు 10 పిపిఎమ్ కంటే తక్కువ గా ఉంటుంది. ఇదే విధం గా సుమారు 680 కోట్ల రూపాయల వ్యయం తో ఏర్పాటయ్యే సీ వాటర్ డీశాలినేశన్ ప్లాంటు తాజా నీటి పై ఆధారపడటాన్ని తగ్గించడం లో తోడ్పడడం తో పాటుగా ఏడాది అంతటా క్రమం తప్పక హైడ్రోకార్బన్స్ మరియు పెట్రోకెమికల్స్ తాలూకు సరఫరా కు పూచీ పడుతుంది. రోజు కు 30 మిలియన్ లీటర్ (ఎమ్ఎల్డి) సామర్థ్యాన్ని కలిగి ఉండేటటువంటి ఈ ప్లాంటు లో సముద్ర జలాన్ని శుద్ధి ప్రక్రియ ల కోసం అవసరపడే సామాన్యమైనటువంటి నీటి రూపం లోకి మార్పు చేయడం జరుగుతుంది.

# అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం.. ప్రొటోకాల్ పాటించకుంటే చర్యలుంటాయన్న వీరయ్య!



వరంగల్, సెప్టెంబర్ 3: భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఇవ్వాల (శనివారం) పర్యటించారు. ఈ క్రమంలో వాజేడు మండల అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ పాటించచడం లేదని ఫైర్? అయ్యారు. ఎంపీవో శ్రీకాంత్, ఎంపీడీవో విజయ తీరుపై మండిపడ్డారు. నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఎమ్మెల్యేకు తెలియకుండా వివిధ పంచాయతీల్లో అధికారులు పంపిణీ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు.

తన నియోజకవర్గంలో తనకు తెలియకుండా ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలు ఎలా ప్రారంభిస్తారన్నారు. ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం అధికారులకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రోటోకాల్ తెలియకపోతే అడిగి తెలుసుకోవాలి. కానీ, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఇదేమైనా మీ బాబు జాగీరా అంటూ మండిపడ్డారు పొదెం వీరయ్య. ప్రభుత్వం నుండి ప్రజలకు మంజూరయ్యే ప్రతిదీ తన దృష్టిలో ఉండాలని అధికారులకు సూచించారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్ శరత్



మెదక్, సెప్టెంబర్3 : నేటినిజం (ప్రతినిధి):పేట ప్రభుత్వ ఆసుపత్రిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించాలని, అదేవిధంగా ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందజేయాలని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ రాజర్షి షా, పురపాలక సంఘం పిల్లోడి విశ్వనాథన్, సూపరిండెంట్ సత్యనారాయణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం




ఖమ్మం, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): మధిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బోనకల్ 1 సెక్టార్ లోని చిరునోములలో అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా పోషకాహార వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. శనివారం బోనకల్ మండలంలో చిరునోముల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం సందర్భంగా తల్లి, పిల్లలకు మరియు గ్రామ పెద్దలకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక, ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, విటమిన్ల వంటి పోషకాలన్నీ అంగన్వాడీలో లభించే బాలామృతం, గుడ్లు, పాలు, తదితర పదార్థాలలో ఉంటాయన్నారు. కావున గర్భిణీ స్త్రీలు, పిల్లలు, అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించి పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరగాలి : కలెక్టర్ గోపి



వరంగల్, సెప్టెంబర్ 3: వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు నిమజ్జన ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లాలో గణేష్ నిమజ్జన ప్రదేశాలైన రంగసముద్రం ఉర్సు గుట్ట కట్టమల్లన్న చెరువు, దేశాయిపేట చిన్న వడ్డే పల్లె నిమజ్జన ప్రదేశాలను జిడబ్ల్యూఎంసి కమిషనర్ ప్రావీణ్య, ఆర్డీఓ మహేందర్ జి సంబంధిత అధికారులతో కలిసి శనివారం కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగసముద్రం, బేస్తం చెరువు, కట్టమల్లన్న చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, కోట చెరువుల దగ్గర ఎలాంటి ఆటంకాలు లేకుండా భారీ గేట్లను ఏర్పాటు చేయాలని? వచ్చిపోయే వాహనాలకు పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతి చెరువు దగ్గర భారీ క్రేన్లను పెట్టాలని అదనంగా మరో రెండు ఎమర్జెన్సీ కోసం క్రేన్లను ఉంచాలన్నారు. గజ ఈతగాళ్లను.. బోట్లను ఏర్పాటు చేయాలని, గుర్రపు డెక్క తొలగించి చెరువు అంతా శుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ నుంచి ఏ పరిమాణాలలో విగ్రహాలు వస్తాయన్న సమాచారం రెవెన్యూ అధికారుల దగ్గర ఉండాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# స్వచ్ఛ గురుకుల వారోత్సవాలపై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ

మెదక్, సెప్టెంబర్3 : నేటినిజం (ప్రతినిధి):స్వచ్ఛ గురుకుల వారోత్సవాలపై రూపొందించిన పోస్టర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ శనివారం నాడు తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని సాంఘీక సంక్షేమ, ఎస్సి పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్ మరియు సమన్వయాధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో వారోత్సవాల పోస్టర్ ను రిలీజ్ చేశారు .ఈ వారోత్సవాలు ఈ నెల 5 నుండి 11 వరకు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజు వివిధ రకాలైన కార్యక్రమాలు చేపట్టి అన్ని గురుకులాలను అందంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆమె తెలిపారు. వీటిలో స్వచ్ఛతకు పెద్ద పీత వేయడం జరుగుతుందని ప్రతిమ సింగ్ తెలిపారు. ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి నగదు బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సమన్వయాధికారులు, ప్రధానాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మ అవార్డులు-2023 నామినేషన్లకు సెప్టెంబర్ 15 వరకు గడువు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:పద్మ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు మే 1, 2022 న ప్రారంభించబడ్డాయి. పద్మ అవార్డుల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2022. జాతీయ స్థాయిలో అందించే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (ప్రభిబిజాబ:// జీబిజీటిఐ.ఐనిఐ.తిని ) ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు మన దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలు. 1954 లో ప్రారంభించబడిన ఈ అవార్డులు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడతాయి. ఈ అవార్డు 'వర్క్ ఆఫ్ డిస్టింక్షన్' ను గుర్తించటానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివిధ కళలు, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజాసంబంధాలు, సేవ, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమ, మొదలైన రంగాలలోను.. విభాగాలలో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/ సేవలకు గాను ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు, శాస్త్రవేత్తలు తప్ప పీఎస్‌యులలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కారు.

పద్మ అవార్డులను "పీపుల్స్ పద్మ" గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల దేశ పౌరులందరూ స్వీయ నామినేషన్‌లతో సహా నామినేషన్లు / సిఫార్సులు చేయాలని అభ్యర్థించడమైంది.

నామినేషన్ లు/సిఫార్సులు పైన పేర్కొన్న పోర్టల్ పై లభ్యం అయ్యే నిర్దిష్ట ఫార్మాట్‌లలో పేర్కొనబడ్డ అన్ని సంబంధిత వివరాలు కలిగి ఉండాలి, సిఫార్సు చేయబడిన ఆమె/అతని సంబంధిత రంగం/వృత్తి లో వారి వారి విశిష్టమైన , అసాధారణ ప్రతిభ/ విజయాలు/సర్వీసులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా కథన రూపంలో గరిష్టంగా 800 పదాలలో తెలియజేయాలి.

అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు / విభాగాలు, రాష్ట్రాలు / యుటి ప్రభుత్వాలు.. భారత రత్న మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, ప్రతిభా వంతులైన వ్యక్తులను గుర్తించడానికి సమిష్టి ప్రయత్నాలు చేయవచ్చని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అభ్యర్థించింది. సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్సీలు మరియు ఎస్టీలు, దివ్యాంగులు , సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారిని ఇందుకు సిఫారసు చేయవచ్చు.

పద్మ అవార్డులకు సంబంధించిన మరిన్ని వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (www.mha.gov.in), వెబ్ సైట్ లో 'అవార్డులు, పతకాలు' శీర్షిక కింద, పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in ) లభిస్తాయి. ఈ అవార్డులకు సంబంధించిన నియమ నిబంధనలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్ తో వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యాదగిరి రావు



మహబూబాబాద్, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల సోమయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు , గ్రామ సర్పంచ్ చింతల భాస్కర్. దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు . వీరితో పాటు పులిగిళ్ళ పూర్ణ చందర్, పులిగిళ్ల కుమారస్వామి, సంకటాల వెంకన్న, బండి మల్లేష్, పులిగిళ్ళ సతీష్,గుంటల కోమురెల్లి తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవలతో ప్రత్యేక గుర్తింపు.. ఏఈ వెంకట్‌కు ఘన సన్మానం




కరీంనగర్ , సెప్టెంబర్ 3:పదవీ కాలంలో పని చేసే ప్రాంతంలో ఉత్తమ సేవలు అందిస్తే ప్రజలు, అధికారుల నుంచి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జడ్పీటీసీ బండారి రామ్మూర్తి పేర్కొన్నారు.

శనివారం పెద్దపల్లి మండల రూరల్ ఏఈ వెంకట్ నారాయణ పెద్దపల్లి డివిజన్ కార్యాలయానికి ఏఈ కమర్షియల్‌గా బదిలీ కాగా, మండలంలోని ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఏఈ వెంకట్ నారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఆయా గ్రామాలలో ఏఈగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈకార్యక్రమంలో పద్దపల్లి సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎలగందుల శంకరయ్య, సర్పంచ్‌లు ఆడెపు వెంకటేశం, చుంచు సదయ్య, కన్నం జై, కనపర్తి శ్రీలేఖ ప్రభాకర్‌రావు, ఎద్దు కుమారస్వామి, కొమ్ము శ్రీనివాస్, శిలారపు సత్యంతోపాటు విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆగస్టు నెలలో 152.5 కోట్ల ఆధార్ కార్డు ప్రామాణికరణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: దేశంలో ఆధార్ నమోదు, వినియోగం మరియు ఆమోద కార్యకలాపాలు వేగంగా సాగుతున్నాయి. 2022 జూలై చివరి నాటికి దేశ ప్రజలకు 134.11 కోట్లకు పైగా ఆధార్ కార్డులు జారీ అయ్యాయి.

జూలై నెలలో 1.47 కోట్ల మంది ఆధార్ మార్పుల కోసం దరఖాస్తు చేశారు. వీటిలో ప్రజల నుంచి అందిన వినతుల మేరకు 63.55 కోట్ల ఆధార్ కార్డులలో మార్పులు చేర్పులు చేసి నవీనీకరించడం జరిగింది. భౌగోళిక, బయో మెట్రిక్ మార్పుల కోసం ప్రజల నుంచి ఆధార్ కేంద్రాల నుంచి భౌతికంగా మరియు ఆన్‌లైన్ పద్ధతిలో ధరఖాస్తులు అందాయి.

జూలై నెలలో ఆధార్ ద్వారా 152.5 కోట్ల అధీకృత కార్యకలాపాలు జరిగాయి. వీటిలో ఎక్కువ శాతం ( 122.57 కోట్లు) వేలిముద్రల బయోమెట్రిక్ ప్రామాణీకరణ కార్యకలాపాలు జరిగాయి. భౌగోళిక అధీకృత కార్యకలాపాలు రెండో స్థానంలో నిలిచాయి.

2022 జూలై చివరి నాటికి ఆధార్ వినియోగించి మొత్తం 7885.24 కార్యకలాపాలు జరిగాయి. జూన్ చివరి నాటికి ఈ సంఖ్య 7702.74 కోట్లుగా ఉంది.

జూలై నెలలో కొత్తగా 53 లక్షల ఆధార్ కార్డులు జారీ అయ్యాయి. వీటిలో ఎక్కువ శాతం కార్డులను 18 సంవత్సరాల లోపుళి వయస్సు (0 నుంచి 18 మధ్య వయస్సు ఉన్నవారు) వయస్సు ఉన్నవారికి జారీ చేయడం జరిగింది. దేశంలో వయో జనులందరూ దాదాపు ఆధార్ కార్డు కలిగి ఉన్నారు. దేశంలో ఆధార్ కార్డు కలిగి ఉన్న వయోజనుల శాతం 93.42 వరకు ఉంది. 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో దాదాపు 90% మంది వయోజనులు ఆధార్ కార్డు కలిగి ఉన్నారు.

డిజిటల్ వ్యవస్థ ద్వారా సుపరిపాలనకు మార్గం సుగమం చేస్తున్నసౌకర్యాల్లో కీలకంగా ఉన్న ఆధార్ సౌలభ్య జీవన విధానం, సులభతరం వ్యాపార నిర్వహణకు దోహదపడుతోంది. గుర్తించిన లబ్ధిదారులకు పారదర్శక విధానంలో సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూస్తున్న ఆధార్ వ్యవస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు విభాగాల పనితీరు, సామర్థ్యం పెంపుదలకు అవకాశం కల్పిస్తోంది. దేశంలో దాదాపు 900 కి పైగా సంక్షేమ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధార్ తో అనుసంధానం చేసి అమలు చేస్తున్నాయి.

వంట గ్యాస్ సబ్సిడీ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద అందుతున్న ప్రయోజనాలను ప్రత్యక్ష విధానంలో బదిలీ అయ్యే అంశంలో ఆధార్ పేమెంట్ బ్రిడ్జి (ఙఖ) కీలక పాత్ర పోషిస్తోంది. జూలై నెలలో ఆధార్ పేమెంట్ బ్రిడ్జి ద్వారా మొత్తం 12511 కోట్ల రూపాయల మేరకు లావాదేవీలు జరిగాయి.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రాధాన్యత ఇస్తున్న డిజిటల్ ఇండియా రూపకల్పన అంశంలో ఆధార్ కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఈ-కేవైసీ, ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం, ఆధార్ ఆధారిత ప్రత్యక్ష బదిలీ విధానం లాంటి ముఖ్యమైన కార్యకలాపాలు ఆధార్ ద్వారా సాగుతూ డిజిటల్ ఇండియా నిర్మాణం కోసం సహకరిస్తున్నాయి.

ఆధార్ ఆధారంగా జూలై నెలలో 22.84 కోట్ల ఈ-కేవైసీ లావాదేవీలు జరిగాయి. జూన్‌లో 1226.39 కోట్లుగా ఉన్న ఈ-కేవైసీ లావాదేవీల సంచిత సంఖ్య జూలైలో 1249.23 కోట్లకు పెరిగింది. ఆధార్ కలిగి ఉన్న వ్యక్తి నుంచి సమ్మతి పొందిన తర్వాత ఈ-కేవైసీ లావాదేవీ జరుగుతుంది. దీనివల్ల పత్రాల సమర్పణ, వ్యక్తిగత ధృవీకరణ అవసరం ఎక్కువగా ఉండదు.

ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ (ంఇఖూ) మరియు మైక్రో యిఓల నెట్‌వర్క్ ద్వారా 1507 కోట్ల బ్యాంకింగ్ లావాదేవీలు జరిగాయి . క్షేత్ర స్థాయిలో ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఈ వ్యవస్థ అవకాశం కల్పించింది. . ఒక్క జూలైలోనే భారతదేశ వ్యాప్తంగా 22.37 కోట్ల ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ లావాదేవీలు జరిగాయి.

గమనిక: ఆధార్ విజయాలు మరియు పురోగతిపై యుఐడీఏఐ నెలవారీ బులెటిన్‌ను ప్రారంభిస్తోంది. కొన్ని సమాచార వివరాలు మారే అవకాశం ఉంది.

# ప్రపంచ ప్రమాణాలకు దీటుగా భారతీయ విద్యావిద్యా వ్యవస్థ!




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన 2020వ సంవత్సరపు నూతన విద్యావిధానం (ఎన్.ఇ.పి.), భారతీయ విద్యా స్థాయిని ప్రపంచ ప్రమాణాలకు దీటుగా తీసుకెళ్లగలదని కేంద్ర సైన్స్, టెక్నాలజీ శాఖ సహాయ (స్వతంత్రహోదా) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. భూగోళ శాస్త్రాలు, ప్రధానమంత్రి కార్యాలయ వ్యవహారాలు, సిబ్బంది, ప్రజా సమస్యల వ్యవహారాలు, పెన్షన్లు, అణుఇంధనం, అంతరిక్ష పరిశోధన శాఖలను కూడా ఆయన సహాయమంత్రి హోదాలో పర్యవేక్షిస్తున్నారు.

వాణిజ్య, పారిశ్రామిక ఎ . ా ఎ ా చ ్ . డ . మండలి-(పి.హెచ్.డి.సి.సి.ఐ.2022) విద్యా శిఖరాగ్ర సదస్సులో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలో ప్రవేశపెట్టిన అతి పెద్ద సంస్కరణే నూతన విద్యావిధానమని అన్నారు. ఇది దార్శనికత్వంతో కూడిన ప్రగతిశీల విధానమేకాక, 21వ శతాబ్దపు భారతదేశం అవసరాలకు అనుగుణంగా రూపొందిందని అన్నారు. కేవలం డిగ్రీలపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించడం కాకుండా, విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభకు, విజ్ఞానానికి, నైపుణ్యాలకు, అభిరుచులకు నూతన విద్యావిధానం ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. పరిశోధక విద్యార్థులు, ఇతర విద్యార్థులు తమతమ అభిరుచులకు, అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ ఐచ్ఛిక అంశాలపై నిర్ణయం తీసుకునేందుకు తగిన అవకాశాన్ని కొత్త విద్యావిధానం కల్పిస్తుందన్నారు.

జాతీయ విద్యావిధానం సానుకూల అంశాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా వివరించారు. బహుళ పాఠ్యాంశాల్లో ప్రవేశ/నిష్క్రమణలకు వెసులుబాటు కలిగి ఉండటం ఈ విద్యావిధానంలోని సానుకూల అంశమని, ఎందుకంటే వేర్వేరు సమయాల్లో వేర్వేరు ఉద్యోగ జీవన విధానాలను ఎంచుకునేందుకు తగిన అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఈ విధానం దోహదపడుతుందన్నారు. బహుళ పాఠ్యాంశాల్లో ప్రవేశ/నిష్క్రమణలకు వెసులుబాటును కలిగి ఉండటం ఉపాధ్యాయులకు కూడా ఉపయోగపడుతుందన్నారు. పాశ్చాత్య దేశాలు, అమెరికాలో లాగా, ఉపాధ్యాయులు తమ ఉద్యోగ జీవితంలో సడలింపు, ఎక్కువ స్థాయి అవకాశాలు అందిపుచ్చుకునేందుకు విద్యావిధానం అవకాశం కల్పిస్తుందన్నారు.

మానవశాస్త్రాలు, భాషల అధ్యయనం, సంస్కృతి, క్రీడలు, ఫిట్‌నెస్, ఆరోగ్యం-సంక్షేమం, కళలు-హస్తకళలతో పాటు వైజ్ఞానిక శాస్త్రం, గణితశాస్త్రంతో పాటు సృజనాత్మక, బహుళ అంశాలతో కూడిన పాఠ్యాంశాలకు కొత్త విద్యావిధానం దోహదపడుతుందని కేంద్రమంత్రి తెలిపారు. స్వామి వివేకానంద ప్రబోధించిన మానవ శీల నిర్మాణ విద్య, శ్రీ అరబిందో పేర్కొన్న పరిపూర్ణ విద్య, మహాత్మా గాంధీ పేర్కొన్న ప్రాథమిక మౌలిక విద్యలోని నిజమైన సారాన్ని ఈ విద్యావిధానం ప్రతిబింబిస్తుందని అన్నారు.

దేశంలో సుమారు 4కోట్ల మంది భారతీయులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలతో పోల్చుకుంటే ఈ సంఖ్య చాలా ఎక్కువని, ఈ సంఖ్యను రెట్టింపు చేయడానికి నూతన విద్యా విధానం కృషి చేస్తుందని జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ లక్ష్యం పెద్దదే అయినా అది సాధించదగినదేనని నిస్సందేహంగా చెప్పవచ్చని అన్నారు.

విద్యావిధానానికి సంబంధించి గతంలో తలెత్తిన వ్యత్యాసాలను, లోపాలను మోదీ ప్రభుత్వం పూర్తిగా సవరించి, నూతన విద్యావిధానానికి రూపకల్పన చేసిందని అన్నారు. అసలు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అన్నదే సరైన పద ప్రయోగం కాదని, ఇతర అనర్థాలకు ఇది తావిచ్చిందని అన్నారు. అందువల్ల మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేరును, విద్యామంత్రిత్వ శాఖగా కేంద్రప్రభుత్వం మార్చివేసినట్టు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

విశ్వవిద్యాలయాలు, కళాశాలలు తమ పాఠ్యప్రణాళికలో వ్యవస్థాపకతను, క్రియాశీల స్వభావాన్ని చేర్చడానికి అవకాశం కల్పించడమే జాతీయ విద్యా విధానంలోని అత్యంత ప్రశంసనీయమైన అంశాల్లో ఒకటని జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రక్రియ అర్థవంతమైన రీతిలో జరిగితే, చాలా తక్కువ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు తగిన ప్రోత్సాహాన్ని, ఉద్దీపనను ఈ విధానం అందించ గలుగుతుందని అన్నారు.

ప్రపంచస్థాయి ఆవిష్కరణల సూచిక (జి.ఐ.ఐ.)కు సంబంధించిన ర్యాంకింగ్‌లో భారతదేశం చక్కని ప్రగతిని సాధించిందని, 2025లో 81వ ర్యాంకులో ఉన్న భారతదేశం 2021కల్లా మరింత ముందంజ వేసి, 46వ ర్యాంకుకు చేరిందని, ప్రపంచంలోని 130దేశాల్లో భారతదేశానికి ఈ ర్యాంకు దక్కిందని కేంద్రమంత్రి అన్నారు. జి.ఐ.ఐ. అంశానికి సంబంధించి ఆర్థికంగా దిగువ మధ్యతరగతికి చెందిన 34దేశాల్లో భారతదేశం 2వ ర్యాంకులో ఉందని, మధ్య, దక్షిణాసియాలోని పది దేశాల్లో భారతదేశం ఒకటవ ర్యాంకులో ఉందని అన్నారు. విజ్ఞాన సంపత్తి, చైతన్యవంతమైన స్టార్టప్‌ల వాతావరణం, ప్రభుత్వ, ప్రైవేటు పరిశోధనా సంస్థలు చేసిన ప్రతిభాపూర్వక కృషి కారణంగా జి.ఐ.ఐ.లో భారతదేశం ర్యాంకింగ్ క్రమంగా మెరుగుపడుతూ వస్తోందని అన్నారు.

అధునాతన, తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించేందుకు, అభివృద్ధి చేసేందుకు, విస్తృత పరిచేందుకు భారతదేశం ప్రాధాన్యం ఇస్తూవస్తోందని కేంద్రమంత్రి అన్నారు. అన్ని రంగాల్లోనూ డ్రోన్లను, భారీ డాటా అనలిటిక్స్‌ను, కృత్రిమ మేధోపరిజ్ఞానాన్ని, బ్లాక్ చెయిన్ ఇతర సృజనాత్మక పరిజ్ఞాన్ని విరివిగా వినియోగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. విజ్ఞాన శాస్త్రం వంటి సామర్థ్యాలు మెండుగా ఉన్న రంగాలనుంచి గరిష్టస్థాయిలో ఫలితాలను సాధించేందుకు నవభారతదేశం ఎంతో శ్రద్ధ చూపుతోందన్నారు. దేశంలోని వైజ్ఞానిక సంస్థలను ఇపుడు అధునాతన దేవాలయాలుగా పరిగణిస్తున్నట్టు ఆయన చెప్పారు.

బహుళ అంశాల అధ్యయన పద్ధతుల ద్వారా భారతదేశ విద్యావ్యవస్థను సంపూర్ణంగా పరివర్తన చెందించేందుకే నూతన విద్యావిధానాన్ని ప్రారంభించినట్టు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. జాతీయ విద్యావిధానం అమలులోకి వచ్చి,.. 2022 జూలై 9నాటికి రెండేళ్లు పూర్తయిందని, కొత్త విధానం అమలుతో 28రాష్ట్రాలు, 6కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఉన్నత విద్యా సంస్థల్లో 2,774 సృజనాత్మక మండలులు ఏర్పాటయ్యాయని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రూపొందించిన అంతర్గత ప్రగతి నివేదిక తెలియస్తోందన్నారు. ఉన్నత విద్యా రంగంలోని 2,000 సంస్థలు త్వరలోనే నైపుణ్య కేంద్రాలను ప్రారంభించేందుకు రంగం సిద్ధమైందని, వాటిలో 700 నైపుణ్య కేంద్రాలు నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఉమ్మడి పోర్టల్‌లో నమోదయ్యాయని కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

# క్రిషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి..



వరంగల్, సెప్టెంబర్ 3: క్రిషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎంపియుపిఎస్ వేలుబెల్లి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. క్రిషి స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పొనుగోటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతికత పెరుగుతున్న తరుణంలో.. ప్రతి ఒక్కరూ ఫోన్లతోనే కాలం గడుపుతున్నారని, ఇటువంటి పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, విద్యార్థులల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలనే ఆలోచనతో.. పుస్తకాలను పంపిణి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు ధీటుగా చదివి ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమం అనంతరం అమెరికాలో స్థిరపడిన మయూరి సతీష్, వారి పిల్లలు సిరి, వేదాన్ లు విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు, సైన్స్ చార్టులు, నోట్ బుక్స్,పాడ్స్,స్కూల్ బాగ్స్, కంపాస్ బాక్స్, లైబ్రరీ పుస్తకాలు భద్రపరచుకోవడానికి బీరువా ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్య, నర్సింహారావు, అంజలి, ఎంపిటిసి సంతోషరాణి, ఎస్ఎంసి చైర్మన్ రాజు, ఉప సర్పంచ్ ఉల్లేంగుల సురేష్, ఉపాధ్యాయులు రాంచందర్ కృష్ణ మూర్తి, నారాయణ, నాగరాజు, జయ సుధ, ప్రమీల గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడలో న్యాయవిజ్ఞాన సదస్సు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 3: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో పవిత్ర జూనియర్ కాలేజ్ లో న్యాయ విజ్ఞాన సదస్సు సీనియర్ సివిల్ జడ్జి సంతు రవీందర్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ ప్రతీక్ సిహాగ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జ్ సంతు రవీందర్ మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మరియు వాహనాలకు గఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అలాగే లైంగిక నేరాలు ఫోక్సో చట్టం మీద అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు ఇందులో పాల్గొన్నవారు ఏ జి పి గుడిసె సదానందం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ పరశురాం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్ అలాగే న్యాయవాదులు పోత్తూరి అనిల్ కుమార్ పిట్టల మనోహర్ మాదాసు దేవయ్య బొడ్డు ప్రశాంత్ కుమార్ నరాల శ్రీనివాస్ సుంకపాక నవీన్ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో రెండో దశలో 111 ఆలయాల నిర్మాణం : టీటీడీ ఈఓ ధర్మారెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 3: రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 111 ఆలయాల నిర్మాణం చేపట్టాలని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సనాతన ధర్మ వ్యాప్తిలో భాగంగా మత మార్పిడులను అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండో దశలో ఈ 111 ఆలయాలను నిర్మించనున్నారు. తిరుపతిలోని పరిపాలన భవనంలో శ్రీవాణి ట్రస్టుపై అధికారులతో ఈఓ ధర్మారెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ.. శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. మొదటి దశలో 502 ఆలయాల నిర్మాణం పూర్తికాగా.. రెండో దశలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార ప్రాంతాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో రూ.10 లక్షల వ్యయంతో 111 ఆలయాల నిర్మాణం జరుగనున్నదని చెప్పారు. వీటిలో శ్రీవారి ఆలయాలు -9, రామాలయాలు-77, హనుమంతుడి ఆలయాలు-2, శివాలయాలు? 3, గ్రామదేవతల ఆలయాలు? 20 ఉన్నాయని వెల్లడించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆలయాల నిర్మాణంపై సమీక్ష జరుపనున్నట్లు చెప్పారు.

నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలు, నిర్మాణం జరుగనున్న 111 ఆలయాలకు భజన సామగ్రి అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని హిందూ ధర్మప్రచార పరిషత్ అధికారులను ఏవీ ధర్మారెడ్డి ఆదేశించారు. ఈ ఆలయాల్లో అర్చకులుగా నియమించే వారికి శ్వేత ఆధ్వర్యంలో నిత్యపూజా విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో టీటీడీ జేఈఓలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఏసీఏఓ ఓ బాలాజి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ చైర్మన్ తాళ్లూరు విష్ణు, సెక్రటరీ త్రినాథ్, జాయింట్ సెక్రటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలో అతిపెద్ద గ్రహం.. జ్యూపిటర్ కంటే 12 రెట్లు పెద్దది..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: జేమ్స్ వెబ్ టెలిస్కోప్ భారీ గ్రహాన్ని కనుగొన్నది. సౌర వ్యవస్థ ఆవల ఉన్న ఆ గ్రహం బృహస్పతి (జ్యూపిటర్) కన్నా పెద్ద సైజులో ఉంది. సౌర వ్యవస్థ అవతల ఉన్న కొత్త గ్రహం చేరికతో ఎక్సోప్లానెట్స్ సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు సౌర వ్యవస్థ బయట ఉన్న గ్రహాల సంఖ్య దాదాపు 5 వేలు దాటింది. అయితే ఈ కొత్త గ్రహాన్ని నాలుగు రకాల లైట్ ఫిల్టర్లలో పరీక్షించారు. చాలా శక్తివంతంగా ఈ గ్రహం వెలిగిపోతోంది. సోలార్ సిస్టమ్ బయట ఎలా ఓ విశిష్ట ప్రదేశం ఉందో ఈ గ్రహాన్ని వీక్షిస్తే తెలుస్తుందన్న అభిప్రాయాన్ని శాస్త్రవేత్తలు వ్యక్తం చేశారు. జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కనుగొన్న గ్రహాన్ని హెచ్ఐపీ 65426బిగా నామకరణం చేశారు. ఇది జూపిటర్ గ్రహం కన్నా సుమారు 12 రెట్లు అధికంగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

ఆ గ్రహం ఏర్పడి దాదాపు 15 నుంచి 20 మిలియన్ల సంవత్సరాలు అయి ఉంటుందని అనుకుంటున్నారు. నాసా తన బ్లాగ్‌లో కొత్త ప్లానెట్‌కు సంబంధించిన చిత్రాలను రిలీజ్ చేసింది. వాస్తవానికి ఈ గ్రహాన్ని 2017లో తొలిసారి గుర్తించారు. కానీ దానికి గురించి పూర్తిగా తెలుసుకోలేకపోయారు. ఇప్పుడు వెబ్స్ టెలిస్కోప్‌తో ఆ ప్లానెట్‌కు చెందిన కొత్త వివరాలను సేకరించారు. జేమ్స్ వెబ్ కెమెరాలో ఉన్న నియర్ ఇన్‌ఫ్రారెడ్ కెమెరాకు ఈ కొత్త ప్లానెట్ చిక్కింది. అయితే అత్యంత దూరం నుంచి కూడా ఆ కెమెరా గ్రహాన్ని గుర్తించింది. మిడ్ ఇన్‌ఫ్రారెడ్ ఇన్‌స్ట్రుమెంట్ కూడా కీలక వ్యవచహరించింది. ఈ దశాబ్దం చివరలో ప్రయోగించనున్న నాన్సీ గ్రేస్ రోమన్ స్పేస్ టెలిస్కోప్ ఆ గ్రహానికి చెందిన మరిన్ని కరోనాగ్రాఫ్ వివరాలను వెల్లడించే అవకాశాలు ఉన్నట్లు నాసా తెలిపింది.

# సమాజ సేవకులు పెద్ది వెంకటేష్‌కు డాక్టరేట్



కరీంనగర్ , సెప్టెంబర్ 3: పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు పెద్ది వెంకటేష్ కు ఇంటర్నేషనల్ కౌన్సిల్ మరియు ఆసియా వేదిక్ కల్చరల్ ఫౌండేషన్ డాక్టరేట్ అందజేసింది. తమిళనాడు రాష్ట్రం హోసూర్ లోని క్లరిష్ఠ హోటల్ నందు శనివారం పెద్ది వెంకటేష్ కు గత ఎనిమిది సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవల్ని కొనియాడుతూ, వారి కృషిని అభినందిస్తూ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుజేసింది.

ఈ కార్యక్రమంలో రచయిత సినీ దర్శకులు శుభశ్రీ రాజన్, నిర్వాహకులు నంబిరాజు, మాజీ శాసనసభ్యులు మనోకరన్ మరియు వివిధ రాష్ట్రాలకు చెందిన సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

